18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 3 జనవరి 2025 | పేజీలు 9

## వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు: అదనపు ఈఓ

భక్తుల భద్రతకు పెద్ద పీట, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు ఎస్పీ సుబ్బరాయుడు



వివరాలు 8లో

## శంకర్ దాదా ఆర్ఎంపీల హవా

- నకిలీ సర్టిఫికెట్లతో తమిళ ఆర్ఎంపీల క్లినిక్‌లు
- అమాయక ప్రజల నుంచి భారీ దోపిడీ
- గ్రామీణ ప్రాంతాల ప్రజలపై ఆర్ఎంపీల అడ్డుగోలు వైద్యం
- కడ పిడి అయినా పట్టించుకోవాలి..!
- ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంపై నమ్మకాన్ని కల్పించాలని ప్రజల డిమాండ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆర్ఎంపీ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, డబ్బుకు ఆశపడి స్థాయికి మించిన వైద్యం చేయవద్దని పదే పదే జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా కొందరు ఆర్ఎంపీ వైద్యులకు పట్టడం లేదు. కొంత మంది కాసుల కోసం కక్కుర్తి పడి గ్రామీణ అమాయక ప్రజల ప్రాణాలతో నకిలీ సర్టిఫికెట్లతో ఆర్ఎంపీలు చెలగాటమాడుతున్నారు. ఆర్ఎంపీల వైద్యం గ్రామీణ ప్రాంతాల ప్రజల పాలిట శాపంగా మారుతోంది. పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. ఏకంగా క్లినిక్‌లు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్‌షాప్, రక్తపరీక్షలు, పడకలు ఏర్పాటు చేసి వైద్యమందిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమచికిత్స మాత్రమే అందించాలి. అయితే కుప్పం గ్రామీణప్రాంతాలలో ఆర్ఎంపీలు దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారే పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవాల్సి ఉంటుంది. కనీసం పదోతరగతి కూడా ఉత్తీర్ణులు కానీ కొంత మందిఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకుని ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతూ వైద్యసేవలందిస్తున్నారని ప్రముఖులు, ప్రజలు విమర్శిస్తున్నారు. **కుప్పం బార్డర్‌లో తమిళ ఆర్ఎంపీల హావ...** తమిళనాడు నుంచి వచ్చిన కొంతమంది ఆర్ఎంపీలు కుప్పం

మిగతా 4లో

## క్రీడల్లో యువత పాత్ర కీలకం : ఎమ్మెల్యే నెలవల

పాగగొట్టం ప్రాంతంలో యుఎస్ స్పోర్ట్స్ క్లబ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** యువత క్రీడల్లో రాణించాలని, ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని దేశం, సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకమనిభారతదేశం అభివృద్ధి చెందటానికి యవత కీలక పాత్ర పోషిస్తుందనినేటి ఉరుకుల పరుగుల జీవితంలో విద్యతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరత ఎంతైనా ఉందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని స్వర్ణముఖి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్, ఫుట్‌బాల్ ఇండోర్ ప్రాక్టీస్ స్టేడియంను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, టీడీపీ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ యువతను క్రికెట్, ఫుట్‌బాల్‌లో ప్రాణీలును చేయాలన్న ఉద్దేశ్యంతో నాయుడుపేటలో

మిగతా 2లో

## జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించండి : కలెక్టర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. గురువారం నగరంలోని స్థానిక నూతన కలెక్టరేట్ సమీపంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన ప్రధాన కార్యాలయంను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివ్ భజరంగ్ సింగ్‌తో కలసి ప్రారంభించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మర్ ఎఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా అభివృద్ధికి మా బ్యాంక్ ఎక్కువ కృషి చేసేలా పనిచేస్తామని, సప్తగిరి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంనకు సొంత భవనం దాదాపు 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్థులతో నిర్మించామని, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌నకు ఇదివరకు స్వంత భవనం లేదని, సప్తగిరి గ్రామీణ బ్యాంకు అధికారులు, సిబ్బంది ఆకాంక్షల మేరకు కొత్తగా భవనం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధిలో భాగంగా 100 బ్రాంచ్‌ల పైన పనిచేస్తున్నాయన్నారు. ఖాతాదారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జనరల్‌మేనేజర్ చంద్రశేఖరన్, జనరల్ మేనేజర్ ప్రభాకరన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ ఇతర బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

మేనకూరు ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు



5లో

## సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : కలెక్టర్



8లో



## క్రీడల్లో యువత పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

నూతనంగా యుఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్, ఫుట్‌బాల్ ఇండోర్ ప్రాక్టీస్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవల దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నెలవల



సుబ్రహ్మణ్యం దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఓజిలి మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు వినోద్ కుమార్ నాయుడు, మొద్దు చంద్ర, జె. మురళి, ఎం.రవి హాజరయ్యారు. మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

**పాకాల, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారం కొరకే కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని, భూ సమస్యలు ఏదైనా ఉంటే రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పాకాల మండలం ఇన్చార్జి తాహసిల్దార్ సంతోష్ సాయి అన్నారు. పాకాల మండలం అచ్చం



అగ్రహారం రెవిన్యూ పంచాయతీ నందు గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో భూమి సర్వే కొరకు, హౌసింగ్ , మ్యుటేషన్, వివిధ రకాలుగా మొత్తం 32 రెవిన్యూ ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్, రెవిన్యూ సిబ్బంది వినోద్, వాసుదేవ రెడ్డి, లక్ష్మి, శైలజ, మహదేవ, వానాద్రి, గజపతి, ప్రజా ప్రతినిధులు కృష్ణమనేని సావిత్రి ప్రభాకర్, చంగళ్ రాయలు , జ్యోతి నాయుడు, లక్ష్మీపతి, చంద్రయ్య నాయుడు, రఘునాథ్ నాయుడు, సోము, నాగరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లి ఎమ్మెల్యేను కలసిన ఇర్షాద్

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా రొంపిచెర్ల మండల



దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఇర్షాద్, ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మదలీలు కలిశారు. మదనపల్లిలో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను దివ్యాంగులందరికీ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. ప్రభుత్వం ద్వారా బ్యాటరీ స్కూటర్లు, సైకిళ్లు, వాకింగ్ స్టిక్, టాయిలెట్ చైర్‌లు వంటి పరికరాలను దివ్యాంగులకు అందజేయాలని కోరారు. దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## డిఎంఅండ్‌హెచ్‌ఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం తిరుపతిలో జిఎంపి సభ్యులు ఏపిజిఎంపిడబ్ల్యుఏ డిస్ట్రిక్ట్ సెక్రటరి డి.ఏడు కొండలు సారథ్యంలో నూతనంగా డిఎంఅండ హెచ్‌ఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బాలకృష్ణ నాయక్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ బాలకృష్ణనాయక్ పదవీ బాధ్యతలు చేపట్టడంతో



వారిని జిఎం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలియజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఓని శాలువా, పుష్పగుచ్చం, పూలమాలతో సత్కరించి శ్రీకాళహస్తిస్వామివారి ప్రసాదం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లీడర్స్ ఎం.మోహన్, ఎం.శివశంకర్, సి.రామ్మూర్తి, జి.వీరయ్య, తిరుపతి లీడర్స్ జె.కుమార్, గురుస్వామి, మునిప్రకాష్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్ రైడ్... సేఫ్ లైఫ్

### వాహనాల తనిఖీల్లో పిచ్చాటూరు పోలీసులు

**పుత్తూరు, పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** వాహనాల తనిఖీల్లో భాగంగా పిచ్చాటూరు పోలీసులు హెల్మెట్ వాడకంపై, సీటు బెల్టు ధరించడం వల్ల అవగాహన కార్యక్రమాలను పిచ్చాటూరు ఎస్సై వెంకటేశ్వర్లు చేపట్టారు. హెల్మెట్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ద్విచక్ర వాహనదారులతో సంభాషించి హెల్మెట్ భద్రత గురించి వారికి అవగాహన కల్పించారు.

**సీటు బెల్టు, హెల్మెట్ ఎందుకు ధరించాలి...** ప్రాణాలను కాపాడుతుందిలి: హెల్మెట్‌లు తలకు గాయం అయ్యే ప్రమాదాన్ని మరియు మరణాన్ని తగ్గిస్తాయి. మీ భవిష్యత్తును రక్షిస్తుందిలి: తల గాయం మీ విద్య, వృత్తి మరియు వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది, దానివల్ల మి భవిషత్తు అంధకారంలో పడుతుంది. ముఖ్యంగా స్కూల్ జోన్‌లు నివాస ప్రాంతాలలో వేగం చేయవద్దు.



జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించండిలి: నిర్దేశించిన జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్లను దాటాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల జరిమానాలు లేదా మీ లైసెన్స్ సస్పెండ్ చేయబడవచ్చు. ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించండి మరియు హెల్మెట్ ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులదే కీలక పాత్ర




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులదే కీలక పాత్ర అని మండల అబ్జర్వర్, సమగ్ర శిక్ష ఏపీవో రుక్మాంగద అన్నారు. స్థానిక కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రుల కమిటీ సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజన నాణ్యతను తల్లిదండ్రుల కమిటీ విధిగా పర్యవేక్షించాలని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల సరైన పర్యవేక్షణ లేకుంటే సెల్ ఫోన్ వినియోగానికి బానిసలై చదువు పట్ల ఆసక్తి సన్నగిల్లి ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు సహ పాఠ్యాంశాలు ఆటలు పాటలు ద్వారా సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించవచ్చని వివరించారు. అనంతరం ఆర్పిలు హరికుమార్, పీవీఎస్ఎన్ రాజు, గోవిందరాజులు పాఠశాల యాజమాన్యకమిటీ విధులు బాధ్యతలు, బాలల హక్కుల పరిరక్షణ, పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, సమకాలీన సమస్యలు వంటి అంశాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రు కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై ప్రవహిస్తున్న నీరు సచివాలయ సిబ్బందికి కనబడదా?

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్ల గ్రామపంచాయతీ సచివాలయం ముందే ప్రవహిస్తున్న నీరు,సచివాలయ ప్రాంగణంలో గల వాటర్ ప్లాంట్ నుండి నీరు వృదాగా రోడ్డు పై ప్రవహిస్తుంది.గ్రామం లోకి వచ్చేవారికి స్వాగతం పలుకుతున్నట్లు ఉంది.ప్రతిరోజు సచివాలయ ఉద్యోగులు అదే నీటిని తొక్కుకుంటూ సచివాలయం లోకి వెళుంటారు.అంతే కాకుండా ఈ దారిగుండా అనునిత్యం ప్రజలు తిరుమణపల్లి కి వెళ్తుంటారు,వస్తుంటారు.ఈ విధముగా మంచినీరు వృదా అవుతుండగా నీరు ఎక్కడైతే నిలుస్తుందో అక్కడ దోమలు పెరిగి జబ్బులకు దారితీస్తున్నాయి. అంటురోగాలు రాకముందే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.అంతే కాకుండా గత వారం రెవిన్యూ సదస్సు కు మండల స్థాయి అధికారులు సైతం హాజరైనారు.కనీసం అప్పుడైనా ఈ నీటి వృదాపై అధికారులు స్పందించడం లేదంటే వీళ్ళకు తమ విధులలో ఎంతటి నిర్లక్ష్యం ఉందో ఇట్టే అర్థమౌతుందని ప్రజలు అంటున్నారు.కావున వెంటనే ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



## కీచకోపాధ్యాయుడి అసభ్య ప్రవర్తనపై ఆందోళన

### పట్టని అధికారులు... నిలదీసిన చైర్మెన్

**గూడూరు, మేజర్‌న్యూస్:**

విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ సభ్య సమాజానికి సిగ్గు పడే విధంగా వ్యవహరిస్తూ నిర్లజ్జగా వ్యవహరిస్తున్న వైనమిది. గురువారం జరిగిన పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ల సమావేశంలో ఆ పాఠశాల చైర్మెన్ నిలదీయడంతో వెలుగులోకి వచ్చిన సంఘటన. గూడూరు డివిజన్ పరిధిలోని ఉడతావారిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో జాన్‌వెస్లీ అనే ఉపాధ్యయుడు అభం శుభం తెలియని బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తస్తున్నట్లు తల్లదండ్రులు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోవడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత వారం రోజులుగా ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తనపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెల్సింది.

అయితే ఆ అధికారి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవల్సింది పోయి మీన మేషాలు లెక్కించడం వెనుక పలు ఆరోపణళు వినవస్తున్నాయి. విద్యాబుద్ధులు బోధించాల్సిన ఉపాధ్యాయుడు ఏమి చెపుతన్నారో ఏమి చేస్తున్నారో తెలియని వయస్సులోని చిన్నారుల పట్ట ఇలా జరుగుతుందని ఫిర్యాదు వచ్చినా పట్టని అధికారి నిర్వాహం వెనుక ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులు అయినా తేల్చాల్సి ఉంది. ఈ అధికారి ప్రతి దానికి ఓ రేటు ఫిక్స్ చేసుకుని ఉపాధ్యాయులతో ఓ ఆట ఆడుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు బడికి సక్రమంగా రాని ఉపాధ్యాయులను గుర్తించి వారి నుంచి నెల మామూళ్లు వసూలు చేసుకుంటున్నట్లుఆరోపణలు ఉన్నాయి. చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి వ్యవహారంలోనూ అతడితో కుమ్మక్కై చర్యలు తీసుకోవడంలో అలక్ష్యం ప్రదర్శించినట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ప్రధానోపాధ్యాయురాలు కూడ పాఠశాలలో జరిగిన సంఘటనపై ఉపాధ్యాయుడిపై మండల విద్యాశాఖాధికారికి సమాచారం ఇచ్చిన ఉన్నట్లు తెల్సింది. ఇవేవి పట్టని విద్యాశాఖాధికారి విద్యా కమిటీ చైర్మెన్ చైర్మెన్ల సమావేశంలో నిలదీయడంతో విచారణ వేసి తగు చర్యలు తీసుకుంటానని దిద్దుబాబు చర్యలు ప్రారంభించినట్లు తెల్సింది. దీనిపై విద్యాశాఖ అధికారి వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులో లేక పోవడం విశేషం.

## క్రీడలతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుంది

### ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్



**గూడూరు, మేజర్‌న్యూస్:** క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వంమానసికోల్లాసం పెరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 27వ ఇంటర్ పాలటెక్నిక్ స్పోర్ట్సమీట్ క్రీడలను ప్రారంభించారు. యాన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు చదువుతోపాటు ఎంతో అవసరమన్నారు. అంతర కళాశాలల క్రీడలతో విద్యార్థులకు కమ్యునికేషన్ నైపుణ్యాలు కూడ వృద్ధి చెందుతాయని తెలిపారు. దీనికతోడు గెలుపోటములను ధైర్యంగా ఎదుర్కొనేందుకు దోహద పడుతాయని తెలిపారు. మొదటగా 800మీ రన్నింగ్‌లో గెలుపొందిన బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి వారోత్సవాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** ప్రగతి సేవా సంస్థ 5వ వార్షికోత్సవం జనవరి12 వరకు "ప్రగతి వారోత్సవాలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు చంద్రవేఖర్ తెలిపారు. గురువారం అన్నంగి రమణయ్య జ్ఞాపకార్థం కుమారుడు అన్నంగి భాస్కర్‌రావు (అర్చన భాస్కర్) సహకారంతో 50మంది మహిళలకు చీరలను, వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి చంద్రశేఖర్ ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు పయ్యావుల మురళి నాయుడు కుమార్ నాయుడు మెడనూరు సురేష్ రెడ్డి కోట వెంకటేశ్వర్లు పిల్లిళ్ల శ్రీను పోతిరెడ్డి పెంచలయ్య నాగరాజు సంచి ముని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షులుగా గాలి

**గూడూరు రూరల్. మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ రోజు ఉదయం పోటుపాళెం గ్రామంలో సమావేశం నిర్వహించారు. మండల కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. గాలి ప్రకాష్ నాయుడుని గూడూరు రూరల్ మండలం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి . భైరప్ప, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వేమారెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.



## బీటీఏ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బిటిఏ తిరుపతి జిల్లా శాఖ 2025 సంవత్సరం డైరీ,క్యాలెండర్లను గురువారం నాయుడుపేట జడ్పీ హైస్కూల్లో గూడూరు డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సనత్, ఎంఈఓ బాణాల, మునిరత్నంలు ఆవిష్కరించారు. ఎస్ఎంసి ట్రైనింగ్ సందర్భంగా నాయుడుపేట జడ్పీ హైస్కూల్‌ను పరిశీలించేందుకు వచ్చిన గూడూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సనత్, నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి బాణాల.మునిరత్నంలకు బిటిఏ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిటిఏ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిటిఏ నాయకులు పేర్నాటి, రామకృష్ణ, జెడ్డావెంకట్రావు, బొడ్డుబాబు, చంద్రయ్య, లక్ష్మీ ప్రసాద్, పెంచలయ్య పాల్గొన్నారు.



## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన కుప్పాల గిరిధర్ కుమార్ అనే భక్తుడు ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10లక్షలు విరాళంగా అందజేశారు. తిరుమలలోని అదనపు ఈఓ క్యాంప్ కార్యాలయంలో గురువారం దాత తన కుటుంబ సభ్యులతో కలిసి అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్యచౌదరికి చెక్‌ను అందజేశారు.



## చెంచయ్య నాయుడుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడుకి ఒళ్ళు హరిబాబు ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వంకాయలు సిద్దులయ్య. ఎర్రమ్మ రెడ్డిపల్లి నీటి సంఘం అధ్యక్షులు చంగయ్య. తెలుగు యువత నాయకుడు నవీన్. తెలుగు రైతు నాయకులు అశ్వద్ధామలు పాల్గొన్నారు.



## వరదయ్యపాలెం అభివృద్ధికి నోచుకోకపోవడానికి ఆక్రమణలే కారణం

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్



**వరదయ్యపాళెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాళెం పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో చెరువు ఆక్రమణ, గోవర్ధనపురం మారేడు కాలువ (పాములకాలువ), పలు పంట కాలువలు ఆక్రమణలపై, ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా గల ఆక్రమణలపై తహసీల్దార్ రాజశేఖర్‌కు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్‌కుమార్ ఫిర్యాదు చేశారు. రెవెన్యూ సదస్సులో పవన్ కుమార్ మాట్లాడుతూ వరదయ్యపాలెం మేజర్‌పంచాయతీ అభివృద్ధికి ఆటంకంగా మారిన భూ ఆక్రమణలపై పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని, డ్రైనేజ్ వాటర్ నుండి వర్షాలకు వరద నీరు పారాలన్న మార్గం లేక ఇళ్లల్లోకి, వీధుల్లోకి నీరు చేరి జనజీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడ్డాయని, చెరువులు, కాలువలు, పంట పొలాల కాలువలు, గుంటలు ఆక్రమణలకు గురైన పరిస్థితి ఏర్పడిందని చివరకు ఆర్అండ్‌బి స్థలాలను కూడా కబ్జా చేశారని ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టాలన్న ఆటంకంగా ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. ఎంతోకాలంగా రెవెన్యూ సమస్యలతో సతమతమవుతున్న సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల ద్వారా త్వరతగతిన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుంటే వరదయ్యపాలెం మేజర్ పంచాయతీలో ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, పోలీస్, ఆర్ అండ్ బి, మండల పరిషత్ శాఖల ఎవరు కూడా రెవెన్యూ సదస్సుకు హాజరు కాకపోవడంతో ఆశ్చర్యంతో పాటు అసహనం వ్యక్తం చేసిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్. గత ప్రభుత్వ హయాంలోని వాసన వీరికి పోలేదా అని సెటైర్‌లు వేయడం గమనార్హం.

## బడి ఈడు పిల్లలు బడిలోనే చేరాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో పాఠశాల యాజమాన్య




కమిటీ మెంబర్స్‌కి ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమగ్ర శిక్ష పాఠశాల విద్య ఆదేశాల మేరకు పలమనేరు మండలంలో ఈరోజు అనగా 2-1-2025వ తేదీ పట్టణంలో గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో కొత్తగాఎంపికైన పాఠశాలయాజమాన్య కమిటీ మెంబర్స్‌కు ఒకరోజు శిక్షణ మండల విద్యాశాఖ అధికారులు పీ.లీలరాణి ఎంఈఓ-2 బాల సుందరం జిల్లా సైన్స్ అధికారి బాల చైతన్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల యాజమాన్య కమిటీ మెంబర్స్‌కు ఆర్‌పిలు రవీంద్రబాబు, మణి, గురుమూర్తి, పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు విధులు బాధ్యతలు బాలల హక్కుల పరిరక్షణ పాఠశాల యాజమాన్యం కమిటీ సమావేశాల నిర్వహణ విధివిధానాలు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక పాఠశాల సామాజిక తనిఖీ పాఠశాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం సమకాలీన సమస్యలపై పరిష్కారాలు విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఏస్థాయిలో ఉన్న పేరెంట్స్ పిల్లలు కచ్చితంగా పాఠశాల విద్యనభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజనం రాగిజావ,చిక్కిస్ అయిన ట్రైనీ టీచర్స్ ఉంటారు. కాబట్టి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మీ పిల్లలు రోజూ హోంవర్క్ రాస్తున్నారా లేదా చూడాలని పిల్లలను పాఠశాలకు నిలిపివేసినప్పుడు చాలా సమస్యలు దారితీస్తుందని పిల్లలను మంచి సంస్కారంతోపాటు నైతిక విలువలు పెంపొందించుటలో గురువుతో పాటు మీరు శ్రద్ధ తీసుకోవాలని ఇక్కడ ట్రైనింగ్ చేసుకున్న కమిటీ మెంబర్స్ తరువాత 4-1-2025 వతేదీ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో మిగతా కమిటీ మెంబర్స్ కు ఆయా పాఠశాలలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎంఈఓ మాట్లాడుతూ మీ ఊరిలో బడిఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని బడికి వారు దూరంగా ఉండకుండా చూడాలని అది వికలాంగులైన ఏ ఇతర కారణాలవల్ల బడిలో లేకపోయినా వారి మీద శ్రద్ధ వహించి పిల్లలు పాఠశాలలో చదువు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ మెంబర్స్‌ను సూచించారు. బాలచైతన్య మాట్లాడుతూ పాఠశాల పర్యవేక్షణ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం అమలు పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరు పరిశుభ్రత మరుగుదొడ్లు వాడడం వంటివి పాఠశాలల పరిరక్షణ మొదలైన వాటిపైన ప్రత్యేక దృష్టిసారించాలని కమిటీ మెంబర్స్‌కు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు హరిబాబు, రెడ్డెమ్మ, గీతా, రంజిత్, అన్ని పాఠశాల చైర్ పర్సన్స్ హాజరయ్యారు.

## గత వైసీపీ ప్రభుత్వం తప్పిదాలపై విచారణ జరపండి

### మంత్రికి గురువారెడ్డి వినతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని అమరావతి సచివాలయంలోని వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివరించి బీసీలకు రాష్ట్రంలో నామినేటెడ్ అవకాశాలు కల్పించాలని అదేవిధంగా రెవెన్యూ సదస్సులులో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి కోరారు.



## పార్టీ తెలుగు దేశం... సంబరాలు మాత్రం వైసీపీ వాళ్ళతో

### పాకం వెంకట సుబ్బయ్య

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోట పోలూరులో వింత రాజకీయం చేస్తున్న మహిళా నాయకురాలు ఇసనాక శ్రీవాణి ఎన్నికల్లో వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద వెతరేకితతో తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకున్న ఆమె ఇప్పుడు సంబరాలు మాత్రం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు మాత్రం ఆ పార్టీ నేతలతో కలిసి కేక్‌ను కట్ చేయడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పాకం వెంకట సుబ్బయ్య తమ భాదను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓకే పార్టీ ఒకే జండా పట్టుకుని తిరుగుతూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్న దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ లాంటి వారిని గూర్చి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుపోయి ఈ లాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరతామని అన్నారు. పార్టీ కోసం కొన్ని సంవత్సరాలుగా పాటు పడుతూ అధికారం కోల్పోయిన 5 సం ఎన్నో అవమానాలు ఎదుర్కొవడం జరిగిందన్నారు. ఆఖరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరతామంటే నాయకులు చేర్చుకోవడం జరిగిందన్నారు.



# శంకర్ దాదా ఆర్ఎంపీల హవా

(మొదటిపేజీ తరువాయి)

బార్డర్‌లోని గ్రామాల్లో క్లినికులు పెట్టుకొని దోచుకుంటున్నారు. వారికి ఎలాంటి వైద్యం తెలియక పోయినా మెడికల్ షాప్‌ల వద్ద రోగాలు పేరు చెప్పుకొని మాత్రలు తెచ్చుకొని ఇక్కడ రోగులకు ఇచ్చి డాక్టర్లుగా చలామణి అవుతున్నారు.10వ తరగతి పాస్ కాని వారు కూడా నకిలీ ఆర్ఎంపీ సర్టిఫికెట్లు తెచ్చుకొని డాక్టర్లు మాదిరి వ్యవహరిస్తున్నారు.దీంతో గ్రామీణ జనం లబో దిబో మంటున్నారు. తక్కువ మోతాదులో మెడిసిన్లు తెచ్చు కొని గ్రామీణ జనం వద్ద ఎక్కువ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.ఇదేమి తెలియని గ్రామీణ జనం సుదూర ప్రాంతంలోని గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లలేక స్థానికంగానే ఉన్న ఆర్ఎంపీల వద్ద చికిత్సలు చేయించు కుని వేలకు వేలు ఖర్చులుపెట్టి నష్టపోతున్నారు. అంతే కాకుండా పట్టణంలోని కొన్ని బడా హాస్పిటల్స్ డాక్టర్లతో లింకులు పెట్టుకొని ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో వచ్చే గ్రామీణ ప్రజలను,వృద్ధులకు ఉన్నది, లేనిది చెప్పి భయ భ్రాంతులకు గురిచేసి కుప్పంలోని పెద్ద హాస్పిటల్స్ కు పంపిస్తుతున్నారు.దాంతో ఈ ఆర్ ఎంపిలకు కమిషన్ లు సైతం అందుతున్నాయి అని సమాచారం.

**ఆపరేషన్లు చేస్తున్న ఆర్ఎంపీలు...** కట్టు కట్టి మందులు వేయాల్సిన ఆర్ఎంపిలు మల్లనూరు, అడవిభూదుగురు, కోటలూరు మొదలైన ప్రాంతాలలో అమాయక జనాన్ని మోసం చేసి తమిళ ఆర్ఎంపీ వైద్యులు ఏకంగా ఆపరేషన్ల కు దిగుతున్నారు.ఇళ్ల వద్దకే వెళ్లి ఆపరేషన్లు చేస్తూ,



చికిత్సలు చేస్తూ వేలకువేలు డబ్బులు దండుకుంటున్నారు. ఇవే కాకుండా చిన్న జ్వరం వచ్చిన ఇళ్ల వద్దకే వెళ్లి ఇంజక్షన్లు,మాత్రలు ఇచ్చి వేలకు వేలు లాక్కుంటున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరక్షరాశ్యులు, వృద్ధులు వీరి బారి నపడి మోసపోతున్నారు. కుప్పం నియోజకవర్గ కేంద్రం కావడం, చుట్టుపక్కల గ్రామాల పల్లెటూర్ల నుంచి వచ్చే పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఈ ఆర్యంపి డాక్టర్లు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడు తున్న వీరి ఆగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయి. అవసరం ఉన్న లేకున్నా ప్రజల ఆర్థిక పరిస్థితి తమ కు పట్టణట్లుగా, ల్యాబ్ టెస్టులు చేయిస్తూ,ఐవి ఇంజక్షన్లు ఎక్కిస్తూ దనార్జనే ధ్యేయంగా కనీస విలువలకు తిలోద కాలిస్తూ బరితెగిస్తున్నారు. ఆర్.యం.పిలు తమ ప్రథమ చికిత్స కేంద్రంలోనే ఒకవైపు మెడికల్ దుకాణం,మరో ప్రక్క రక్త పరీక్ష కేంద్రంలు నిర్వహిస్తూ అధిక ధరలకు జనరిక్ మందులను విక్రయిస్తూ,రక్త పరీక్షపై భారీగా దండుకుంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. చిన్న చిన్న దెబ్బలకు కట్లు కట్టడం, జ్వరం వచ్చిన వాళ్లకు పారాసెట్ మాల్ టాబ్లెట్లు ఇవ్వడం,ప్రాథమిక చికిత్స వరకే పరిమితం కావాలన్న నిబంధనలను బేఖాతాలు చేసి దర్జాగా ఆర్.యం.పి డాక్టర్లుగా చెతస్కోపులను మెడపై వేసుకొని ఎంబీబీయస్ డాక్టర్లుగా వైద్యం చేయడం, యాంటీబయోటిక్ మందులు, స్టెరాయిడ్స్ ఇవ్వడం, సీరియస్ కేసులలో ఆపరేషన్లతో పాటు, గుట్టుగా అబార్షన్లతో పాటు చిన్న చిన్న శాస్త్ర చికిత్సలు చేస్తూ రోగులలో ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని గ్రామీణ ప్రజలు అరోపిస్తున్నారు.

**చూస్తూ మిన్నకుంటున్న వైద్య అధికారులు**

కుప్పం ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున నకిలీ ఆర్ఎంపీలు క్లినికల్ పెట్టుకొని శాస్త్ర చికిత్సలు చేస్తూ వేలకు వేలు దండుకుంటున్నా.. ప్రభుత్వ వైద్యులు పట్టించుకోవడం లేదు. దాడులు చేసే సమయంలో ముందుగానే నకిలీ ఆర్ఎంపిలకు సమాచారం ఇవ్వడంతో వారు ఆ రోజు కనబడరు. దీంతో ప్రభుత్వ వైద్యులు ఉత్తుత్తి తనిఖీలు చేసి మిన్నకుండిపోతున్నారు. ఇంత జరుగుతున్నా వీరిని అదుపులో పెట్టి హద్దులు దాటిన వారిపై చర్యలు తీసుకోవలసిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులు మామూలు మత్తులో మునిగి తమ శాఖకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.ఇకనైనా అధికారులు తమ శాఖతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న, ఈ శంకర్ దాదా, మున్నాభాయ్, యంబిబియస్‌ల మాదిరిగా చలామణి అవుతున్న ఇలాంటి అనుభవం లేని అనుమతులు లేని



ఆర్ఎంపీలపై ప్రజాప్రతినిధులు రాజకీయాలకు, యూనియన్లకు, అతీతంగా కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రులతో అందిస్తున్న నాణ్యమైన వైద్యం చేయించుకునేలా ప్రజలతో నమ్మకాన్ని, అవగాహనాన్ని కల్పించాలని మేధావులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కడ పీడీ అయినా పట్టించుకోవాలి...** నాలుగు మండలాల్లో పెద్ద ఎత్తున గ్రామ గ్రామానికి వెలసిన ఆర్ఎంపీల సిద్ధాంతాన్ని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్ అయినా పట్టించుకోని వీరిని కట్టడి చేయాలని జనం కోరుచున్నారు. వీరు ఎలా పడితే అలా వైద్యం చేసి జనాల ప్రాణాలు బలి తీసుకుంటుండడంతో ఇకపై ఇలా సాగకుండా కడ డైరెక్టర్ అయిన ఆర్ఎంపీలను కట్టడి చేయాలని కుప్పం ప్రజలు కోరుతున్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కావడంతో ఏదైనా జరిగితే పెను ప్రమాదమే వచ్చే అవకాశం ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి నకిలీ ఆర్ఎంపీలపై వేటువేయాలని జనం కోరుతున్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 329 ఫిర్యాదులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి గురువారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 49గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు భుసమస్యలు పరిష్కరించుకోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు.

తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 15193 అర్జీలు అందాయని అందులో నేడు 329 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-19, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -8, క్యాస్ట్ వెరిఫికేషన్-2,మీ సేవ ద్వారా రెవెన్యూ పై-5, రీ సర్వే పై-29, ల్యాండ్ గ్రాబింగ్ పై -1, ఫాం 22ఎ పై -0, ఆర్ ఓ ఆర్ పై -158, ఇతర విషయాలకు సంబంధించి 99 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 155 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సూర్యదినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో సూర్య దినపత్రిక2025 సంవత్సరం క్యాలెండర్ ను శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సూర్య దినపత్రిక ఇంచార్జ్ విసి వెంకటయ్య ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డాక్టర్ వై.కోటేశ్వర బాబు. పోలూరు హరీష్ రాయల్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యదినపత్రిక సిబ్బంది వి.మునిశేఖర్. ఎస్.రాజా. షేక్‌జాకీర్. రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## స్టీల్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెన్నేపల్లి సమీపంలో ఉన్న ఎం.ఎస్.అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు,స్థానిక ఎస్సై కె నాగరాజు హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పరశీలించారు. అగ్ని జ్వాలలు భారీగా ఏసిగి పడడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలు అర్పే ప్రయత్నం చేశారు.పోలీసుల కథనం మేరకు ఈ అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో 6 మంది కాంట్రాక్టు పరిధిలో కార్మికులు పనిచేస్తుండడంతో వారికి తీవ్రమైన గాయాలయ్యాయి. గాయాలు పాలైన వారిని హుటాహుటిన అంబులెన్స్‌లో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొంత మందిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు, తిరుపతి హాస్పిటల్ కు తరలించారు. గురువారం ఉదయం చికిత్స పొందుతూ సిపాయిలాల్ అనే కార్మికుడు మరణించాడు. చికిత్స పొందుతున్న ఆరు మందిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.

**ఘటనా స్థలాన్ని పరశీలించిన ఎమ్మెల్యే...** పెన్నేపల్లి గ్రామ సమీపంలోని ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీ కంపెనీలో అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి ఘటనా స్థలాన్ని పరశీలించారు.ప్రమాదానికి గురైన 7 మందిలో ఇద్దరి పరిస్థితి మాత్రం విషమంగా ఉందని మిగతా వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలియచేసారు.అగ్ని ప్రమాదం సంబవించిన చోట ఎటువంటి పాయిసన్ వాయువులు ఏమి లేవని ఈ ప్రమాదం వల్ల మరి ఎలాంటి ప్రమాదం సంభవించడానికి వీలు లేదని వారన్నారు.



# మెప్మా కార్యాలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

**● మహిళా మార్ట్ లిఫ్ట్ మరమ్మత్తులు చేపట్టండి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని మహిళలకు అండగా ఉన్న పట్టణ పేదరిక నిర్మూలన కేంద్రం (మెప్మా) లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో గల మెప్మా కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, కృష్ణాపురం ఠాణా వద్ద గల మహిళా మార్ట్ ను గురువారం మధ్యాహ్నం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెప్మా కార్యాలయం వద్ద అపరిశుభ్రత, మహిళా మార్ట్ వద్ద లిఫ్ట్ మరమ్మత్తులు చేయకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా కార్యాలయం కు పెద్ద సంఖ్యలో మహిళలు వస్తుంటారని, వారికి మౌళిక వసతులు కల్పించాలని కోరారని అన్నారు. ఈ మేరకు తనిఖీ చేశామని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించామని అన్నారు.



మహిళా మార్ట్ వద్ద లిఫ్ట్ మరమ్మత్తులకు గురి కావడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. ఈ లిఫ్ట్ ను పరిశీలించాలని, త్వరగా మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్, శ్రీనాథ్ రెడ్డి, సిఎంఎం కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖులచే జనవరి ఒకటవ తేదీ బుధవారం సూర్య దినపత్రిక కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి చంద్రప్ప. ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నాయకురాలు కండ్రిగ ఉమా గురువారం సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యంపై..

# కఠిన చర్యలు తీసుకోవాలి

**● మేనకూరు ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** పెళ్లకూరు మండలంలో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో నిన్నరాత్రి బాయిలర్ పేలి ఆరు మంది కార్మికులు గాయపడ్డారు. ఇద్దరు కార్మికులు పరిస్థితివిషమంగా ఉండడంపై నాయుడుపేట పట్టణానికి చెందిన మేనకూరు ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి కోటి రూపాయలు చొప్పున, గాయపడిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలునష్టపరహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో జరుగుతున్న వరుస ప్రమాదాలపై తనిఖీలు జరిపి భద్రతప్రమాణాలు పాటించే విధంగా సేఫ్టీ అధికారులు తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా సేఫ్టీ ఉన్నతాధికారులు మామూళ్ళ మత్తులో నిద్రపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు మేనకూరు, మాంబట్టు, శ్రీ సిటీ లో పనిచేస్తున్న కార్మికుల భద్రత గాల్లో దీపంలా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా స్థాయి ఉన్నతాధికారుల విచారణ బృందం ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్నటువంటి పరిశ్రమలు అన్నింటి పై తనిఖీలు నిర్వహించి కార్మికులకు రక్షణ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు మురళి, నాని తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం వరసిద్ధుని సేవలో

## కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



**ఐరాల, మేజర్‌న్యూస్ :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ హరీష్ కుమార్ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల తహశీల్దార్ కె.మహేష్ కుమారుసర్, ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**▶ సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా**




**వాకాడు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా కోరారు. వాకాడు మండలం తిరుమూరు గ్రామంలోని ఉత్తరపాలెం లో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా తిరుమూరు పంచాయతీ రెవెన్యూ ఉత్తర పాలెం గ్రామంలోని ఉన్నటువంటి భూముల వివరాలను తాసిల్దార్ రామయ్య, మండల సర్వేయర్ శకుంతల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూ సంబంధించిన రికార్డులను పరిశీలించారు, రైతులను ఉద్దేశించి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెవిన్యూ సదస్సును రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు, భూ సమస్యలు ఎలాంటి ఉన్న రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు, ఎప్పటికప్పుడు భూ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ తిరు మూరు పంచాయతీలోని ఉన్నటువంటి భూ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని , అదేవిధంగా భూ సమస్యల మీద వచ్చినటువంటి అర్జీలను సత్వరమే పరిశీలించబడతాయని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా డైరెక్ట్ గా భూ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, టిడిపి నాయకుడు దయాకర్, షేక్ గౌస్ ముహుద్దీన్, వీఆర్వో హరిబాబు, పంచాయతీ కార్యదర్శి సురేష్, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఎర్రచందనం అక్రమ రవాణా మాటు వేసి పట్టుకున్న టీటీడీ విజిలెన్స్





**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమలలో సైతం పుష్పాలు రెచ్చిపోయారు. తిరుమలలోని శిలాతోరణం వద్ద ఓ కారు హల్చల్ చేసింది. వేగంగా వెళ్తున్న కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా అవుతున్నట్లు అటవీ శాఖ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు కారు ఆపి తనిఖీలు చేపట్టారు. కారులోని వెనుక సీటులో గ్రేడ్ ఏ కు చెందిన ఎర్రచందనం దుంగలు లభ్యం అయ్యాయి. ఫారెస్ట్ అధికారులు తనిఖీ చేస్తున్న సమయంలో డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. గమనించిన సిబ్బంది అతనని అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం దుంగలతో పాటు కారును సైతం సీజ్ చేశారు అటవీ శాఖ అధికారులు

# హైందవ శంఖారావం బహిరంగ సభ జయప్రదం చేయండి

**- బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం లో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 5వ తారీఖున విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి హిందువులు వేలాదిగా తరలి రావాలని ర్యాలీ ద్వారా హిందూ సమాజానికి తెలిసే విధంగా విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్, భజరంగ్ దళ్, ఏబీవీపీ, భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో నాలుగు మాడా వీధుల్లో ర్యాలీ నినాదాలు చేస్తూ 5న జరుగు హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలి రాండిని ఆహ్వానం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందూ దేవుళ్ళ, వాహనాలు, రథాలు, దేవాలయాలను ధ్వంసం చేశారని హిందూ సమాజాన్ని, ధర్మాన్ని, దేవాలయాల ఆస్తులను కాపాడుకోవాలని, అందు కోసమే విజయవాడలో లక్షలాది సంఖ్యలో హిందువుల హైందవ శంఖారావం బహిరంగ సభకు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ఎస్వీ రమణ, గరికపాటి రమేష్, కున్నాటి నాగరాజు, గోపాల్, పుల్లయ్య నాయుడు, ధర్మయ్య యాదవ్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఆర్.హరీష్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, తిరుమల శెట్టి నరేష్, రాష్ట్రీయ స్వయం సేవక్ సొట్ట సుకుమార్, పి.సుబ్రమణ్యంరెడ్డి, సురేష్ బాబు, సుబ్రమణ్యం యాదవ్, బాల సుబ్రహ్మణ్యం, జీవి అమర్నాథ్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, కోనేటి అయ్యప్ప, కటికం చెందు, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, సజ్జల హరీష్ రాయల్, పెద్దదాసరి శివారెడ్డి, కనపర్తి



రవి తేజ రాయల్, సిద్ధూ, యతీశ్, సూర బిందు కుమార్, సింగమాల కుమార్, నాని, గిరిధర్ సాయి, సురేష్, సుబ్రమణ్యం యాదవ్, కోలా మురళీ, షేక్ అబ్దుల, నరేష్ తదితులున్నారు.

## ఏటవాకిలి పంచాయతీలో రెవెన్యూ సదస్సు



పుంగనూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఏటవాకిల పంచాయతీ నందు గురువారం ఎం ఆర్ ఓ రాము అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ పంచాయతీ లో న్యాయబద్ధంగా భూ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించడానికి ఈ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు అన్నారు అంతేకాకుండా పంచాయతీలో ఈనెల మూడవ తేదీ నుండి భూములకు సంబంధించిన రీ సర్వే జరుగుతుందని రైతులందరూ తమ ఆధార్ కార్డ్ పాస్ పుస్తకాల జిరాక్సులను వి ఆర్ ఓ వేణు గోపాల్ కు అందజేయాలన్నారు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారుఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీలో 11 00ఎకరాల భూమి 171 ఖాతా పాస్ పుస్తకాలు ఉన్నాయని ఈ పంచాయతీకి నాలుగు టీములను సర్వేకు పంపుతున్నామని ఒక్కొక్క టీం లో నలుగురు చొప్పున ఉంటారని ఆయన తెలియజేశారు రైతులు భూమి వద్దకే వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు ఏవైనా ఇబ్బందులు వస్తే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జగదీష్ టిడిపి నాయకులు మోపురిమోహన్, ఆనంద, రెడ్డప్ప ,రామానుజులు శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించండి

ఐరాల(మేజర్ న్యూస్):



గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ను పరిష్కరించాలని ఐరాల మండల అభివృద్ధి అధికారిణి జి.ధనలక్ష్మి అన్నారు. ఈమేరకు గురువారం ఎంపీడీఓ, పుత్రమద్ది, మిట్టూరు ముదిగోళం. తదితర గ్రామ సచివాలయములను సందర్శించినారు. సిబ్బంది పనితీరును పరిశీలించినారు. సిబ్బంది అందరు కార్యాలయం పనివేళలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే ప్రజలతొ చాలా హుందాగా మర్యాదగా మెలాగాలని సూచించినారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను సందర్శించి, వెంటనే వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలనిఅన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయాలని గ్రామాలను పరిశుబ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాలకు దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ప్రజలను చైతన్య పరచాలని సూచించినారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



కార్వేటినగరం ( మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దారు నాగ రాజు తెలియజేశారు. గురు వారం మండలంలోని ముక్కరవానిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల ద్వారా వివిధ రకాల భూ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు దళారులను ఆశ్రయించక కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవిన్యూ సదస్సులలోని తక్షణం సమస్యకు పరిష్కార మార్గం చూపేందుకు వివిధ శాఖల అధికారులు సదస్సులకు హాజరైనట్లు చెప్పారు ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలొ జరిగిన తప్పులను రెవిన్యూకు సంబంధించిన రీసర్వే సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, మండల సర్వేర్ బాబు, ఆర్ఐ కిరణ్ కుమార్, వీఆర్వోలు అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడప పెద్ద దర్గాను దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: కడప జిల్లాలోని పెద్ద దర్గాను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, తెదేపా నాయకులతో కలిసి కడప పెద్ద దర్గాను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఎమ్మెల్యే, కుటుంబ సభ్యుల చేత ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దంపతులు గిర్వాణీ, చంద్రప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, స్థానిక నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## స్కూల్ అభివృద్ధిలో చైర్మన్లు,వైస్ చైర్మన్లు భాగస్వామ్యం కావాలి

చౌడేపల్లి, మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ఆవరణములో ఇటీవల నూతనంగా ఎంపిక కాబడిన మండలంలోని అన్ని పాఠశాలల కమిటీ చైర్మన్ లకు మరియు వైస్ చైర్మన్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుమలమ్మ, కేశవ రెడ్డి ఎంఈఓ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రతి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా మిడ్ డే మిల్స్ పర్యవేక్షణ బాత్రూములు మరియు స్కూల్ ఆవరణములు శుభ్రముగా స్కావెంజర్స్ ద్వారా చేయించే బాధ్యత స్కూల్ కమిటీ దేనిని తెలియజేశారు. బడి మానేసిన విద్యార్థులను తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించి విధిగా స్కూల్లో చేర్పించాలని తెలియజేశారు. పాఠశాలల్లో జరిగే ప్రతి మీటింగ్ కు హాజరుకావాలని ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరై విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మరియు ప్రధానోపాధ్యాయులు పి నాగరాజు రెడ్డి, పద్మజ, అశ్వత్ నారాయణ,సి.ఆర్పి లు రఘు,సుబ్రమణ్యం,లావణ్య లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఏనుగులు బీభత్సం - సుమారు డెబ్భైవేలు విలువ గల పంటనష్టం



చౌడేపల్లి(మేజర్ న్యూస్): మండలం లోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ గౌన్ చెరువు సమీపంలో రాత్రి నాలుగైదు ఏనుగులు పంటనష్టం చేశాయి.పంటవిలువ సుమారు డెబ్భై వేలు ఉంటుందని రైతులు అవేదన వ్యక్తం చేశారు.రైతుల కథనం మేరకు గౌన్ చెరువు సమీపంలో యస్సి కులానికి చెందిన వెంకటేష్, శ్రీనివాసులు ఇద్దరు కలసి వెంకట్రాజు భూమిని కౌలుకు పంటచేసుకున్నారు.పంట కోసి కుప్పనూర్పిడి చేసే సరికి పొద్దుపొయ్యినది..ఇక బస్తాలకు రేపు ఉదయాన్నే వేసుకుందాం లేనని రైతులు ఇండ్లకు వెళ్ళిపోయారు.ఐతే ఆ రాత్రికే ఏనుగుల మంద ఆగమాగం చేశాయి.వడ్లు పై కప్పిన పట్టను సైతం చింపివేసి,వడ్లు మొత్తం తొక్కితొక్కి తినివేశాయి. ప్రక్కనే గల రాతికూసాలను సైతం విరిచేశాయి.రైతులు ఉదయాన్నే వచ్చి చూసే సరికి పంట మొత్తం ఏనుగులు తిని,అక్కడే మలమూత్రవిసర్జన చూసి రైతులు ఒకసారిగా ఖంగుతిన్నారు.ఈ విషయం వెంటనే రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది.ఏనుగుల వలన పంటనష్టపోయిన రైతులను అధికారులు ఆదుకోవాలని రైతులు కోరడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వెంకటగిరి, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల చేతుల మీదగా పంపిణి చేసారు.ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమాన్ని పూర్తిగా పక్కన పెట్టేసింది అని ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆర్థిక స్థోమత సరిపోక ఇబ్బంది పడే వారు అని తెలియజేసారు.తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు పేదలకు అండగా ఉంటుంది అని అన్నారు.తన హయాంలో చాలా మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందచేశాం అని గుర్తుచేసారు.



## కూటమి ప్రభుత్వంతో గ్రామాలకు మహర్దశ

**- గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**- మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి**

ఓజిలి,మేజర్ న్యూస్: గ్రామాల అభి వృద్ధి టీడీపీతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెలకు వెలుగులా రోడ్లు తయార్ అవుతున్నాయని రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వము ఆలోచనలతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ ,మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గురువారం ఓజిలి మండల లోని మానమల గ్రామంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో ఐదు లక్షల రూపాయలు విలువచేసా సిమెంటు రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. పల్లెల్లో సిమెంటు రోడ్లను వేయిస్తున్న ఘనత ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సిమెంటురోడ్లు, నిర్మించారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లె పండుగ వారోత్సావాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లును నిర్మిస్తున్న ఘనత ఒక కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే



డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం,కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కూటమి మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు జోరుగా సాగుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ నడిపిస్తున్నారని ఆయన తెలిపారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా కనీస అవసరాలు తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వల పై ఎంతైనా ఉంటుంది దాన్ని అమలు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం మండలంలో పల్లె పండుగ కార్యక్రమం భాగంలో సిమెంట్ రోడ్లను నిర్మిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తుందని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**డాక్టర్ సంధ్యా జాన్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వసంతాపురం ప్రజలకు డాక్టర్ సంధ్య జాన్ సూచించారు. వసంతాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉచితచికిత్స అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య జాన్ మాట్లాడుతూ ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప,గడపకు వైద్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని తెలిపారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ సంధ్యా జాన్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. వసంతాపురం గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా జాను,ఉమామహేశ్వరి, చంద్రశేఖర్, జబసేల్వి, సుజమ్మ, స్వప్న,104 సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల ముందుకే ప్రభుత్వ అధికారులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజలు,రైతులు ఎదుర్కొం టున్న భూసమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కలికిరి పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సమస్యల ద్వారా ప్రభుత్వ అధికారులు ప్రజల ముందుకు వచ్చి ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఈ అవకాశం కల్పించాలన్నారు. అనంతరం రైతుల నుంచి 50 భూసమస్యలపై అర్జీలు స్వీకరించారు. అదేవిధంగా పలు భూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ లు వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే థామస్‌కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం ను పురస్కరించుకొని ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్‌ను వెదురు కుప్పం మండలంలోని పాత్రికేయులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలసముద్రం మండలంలోని రేవ రెస్టారెంట్‌లో ఎమ్మెల్యే థామస్ ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బిమినేని చిట్టిబాబు నాయుడును సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు ప న్నూరు రవి, పుల్లూరు రఘునాథరెడ్డి, చల్లా గోవిందస్వామి, యర్ర సాని వరదారెడ్డి, సురేష్ రెడ్డి, గంగాధర నెల్లూరు తెలుగు యువత అధ్యక్షులు గురుశాల కిషన్ చంద్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ చాణిక్య ప్రతాప్, టిఎన్‌టియుసి అధ్యక్షులు గాలి బాబు నాయుడు, రాజశేఖర్ వర్మ, రమణారెడ్డి పాల్గొన్నారు.



# భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : జాయింట్ కలెక్టర్



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జాయింట్ కలెక్టరు శుభం బన్సల్ చెప్పారు. తొట్టంబేడు మండలం పెద్దకనపర్తిలో గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో శుభం బన్సల్ పాల్గొన్నారు. ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. జాయింట్ కలెక్టరు శుభం బన్సల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దాదాపు 70శాతం భూ సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యలు పరిష్కరించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలను అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఒకవేళ సమస్య పరిష్కరించలేక పోతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారునికి తెలియచేయాలన్నారు. రెవిన్యూ అధికారులు అంకితభావంతో ఈ సదస్సులు నిర్వహించాలని శుభం బన్సల్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు, టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడులు పాల్గొన్నారు.

# మండలంలో చురుగ్గా పార్టీ సభ్యత నమోదు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కార్వేటినగర్ మేజర్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్. వి.ఎం. థామస్ సూచనల మేరకు ముస్లిం కాలనీ 88, 92వ బూత్‌ల యందు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సాబీర్, 92,బూత్ ఏజెంట్ దస్తగిరి, నియాజ్, మరియు డేటా అబ్జర్వర్ కిషోర్, ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులు గ్రామసభలో వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పెన్షన్లు, హౌసింగ్, ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను ప్రజలకు అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు సర్పంచ్ ఇబ్రహీం ఖాన్,ఈవో ఎం.సత్యం రెడ్డి,రొంపిచెర్ల 2 పంచాయతీ కార్యదర్శి దశరథ శేఖర్ రెడ్డి,సి సి రాఘవరెడ్డి,హౌస్ ఇన్స్పెక్టర్ మస్తానమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అంబెద్కర్ భవనాణానికి స్థలం కేటాయించండి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం ఉదయం జరిగిన రెవెన్యూ సదస్సులో కాణిపాకంలో అంబెద్కర్ భవనం, వినాయక మిల్క్ డైరీ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మండల రెవెన్యూ అధికారి కె.మహేష్ కుమార్‌కు ఏపీసీసీ మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి వినతి పత్రం సమర్పించారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభను విజయవంతం చేయండి

**ఐరాల, మేజర్‌న్యూస్:** భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప సభ.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు చిత్తూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనం నందు జరిగే సంతాప సభను చిత్తూరు జిల్లాలోని పలువురు ప్రథమ, ద్వితీయ,త్రితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని కాంగ్రెస్ ఏ పిపిసిసి మాజీ కార్యదర్శి పిజి పరదేశి ఒక ప్రకటనలో తెలిపారు.

# గుంతలు పూడిపించిన విశ్రాంత డీఎస్పీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గోకుల్ సర్కిల్ రోడ్ మలుపు వద్ద ఉన్న బారి గుంతలను విశ్రాంత డీఎస్పి సుకుమార్‌బాబు మానవతా దృక్పథంతో గురువారం గుంతలు ఉడిపించారు.నిత్యం ఎందరో వాహన చోదకులు రోడ్డులో గుంతల వలన ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారన్నారు. ఈ మేరకు ఆయన చేసిన ఈ మంచి పనికి స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ సత్యనారాయణ, బాబు భరత్ భూషణ్, దేశాధి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# మా భూమిని మాకు అప్పగించండి :భూ బాధితురాలు గిరిజ




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో తన తండ్రి ఏలుమలైకు 1948లో చంద్రగిరి తాలూకా రెవెన్యూ అధికారి వారిచే తిరుపతి అర్బన్ మండలం, తిమ్మినాయుడుపాలెం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 21/2లో మూడు ఎకరాల 36 సెంట్లు భూమిని కేటాయించారని, నేడు ఆ భూమిపై రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏలుమలై కుమార్తె గిరిజ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1983 వరకు సదరు భూమి అడంగల్ ఖాతాలో కూడా గిరిజ తన భర్త భగవాన్ ల పేరుతోనే ఉందన్నారు. మా స్వాధీన అనుభవంలోని స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని,మా భూమిని మాకు అప్పగించాలని గత తొమ్మిది నెలలుగా రెవెన్యూ అధికారులను, జిల్లా కలెక్టర్‌ను కలిసి అర్జీలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లకు వినతులు సైతం ఇచ్చామన్నారు. మా భూమిని వెంకట నరసరాజు,సూర్య కుమారి, అత్తిరాల శ్రీనివాసులు నాయుడు, ఎం.శ్రీనివాసులు రెడ్డి, మొగల్ అక్రమ్ బేగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు ఆక్రమించారని, ఇకనైనా ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు మా భూ సమస్యను పరిష్కరించి తగిన న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశంలో విజయ్ కుమార్, ముని, ప్రసన్నకుమారి, తంగరాజు, హేమలత, విజయచిత్ర, సుమిత్ర పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీలు కృషి చేయాలని వెదురుకుప్పం మండల విద్యాశాఖ అధికారి దామోదరం తెలిపారు. గురువారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు యాజమాన్య కమిటీలు సహకరించి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించడంలో యాజమాన్య కమిటీలు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.



# సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సదరం సర్టిఫికేట్ల జారీలో అవకతవకలు జరిగాయనే నేపథ్యంలో ప్రభుత్వం నుండి అందిన మార్గదర్శకాల మేరకు రీవెరిఫికేషన్ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలని, కొత్తగా ఇచ్చే సదరం సర్టిఫికెట్లలో అక్రమాలకు పాల్పడితే తప్పక సంబంధిత వైద్య అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం సదరం సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్ పై,దీర్ఘ కాలిక వ్యాధులతో మంచానికే పరిమితమై 15 వేల రూపాయల పెన్షన్ పొందుతున్న పేషంట్ల వివరాలపై, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను పొందుతున్న వాటిపై తనిఖీ మార్గదర్శకాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో, పిడి వెలుగు, డిఎంహెచ్ ఓ, డిసిహెచ్ఎస్ తదితర జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ కృష్ణబాబు సంబంధిత కార్యదర్శులతో కలిసి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు.



అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలని, వారి ఆరోగ్య వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఎక్కువ సదరం విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ల సర్టిఫికెట్లు మంజూరు చేసిన ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని సూచించారు.

వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన సదరం సర్టిఫికెట్లపై పెన్షన్ పొందుతున్న వారిలో మొదటి దశలో మంచానికే పరిమితం అయిన వారి గృహాలను స్పెషలిస్ట్ డాక్టర్, డిజిటల్ అసిస్టెంట్, పిహెచ్సి వైద్యుల బృందం సందర్శన చేసి ప్రభుత్వం నుండి రూపొందించబడిన యాప్ నందు వారి ఆరోగ్య వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందనీ, ఈ నెలాఖరులోపు సదరు మంచానికి పరిమితమైన దీర్ఘ కాలిక రోగాల పేషంట్లకు సంబంధించిన పెన్షన్ల రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు. తదుపరి దశలో ఇతర డిజెబిలిటీ పెన్షన్లు పొందుతున్న వారి సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రణాళికలు సిద్ధం చేసి తేదీలు, గ్రామాలు, ఆసుపత్రుల అనుసంధానంతో వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందన్నారు. సదరు అంశాల నివేదిక ఏప్రిల్ మాసంలోపు పూర్తిచేసేలా ప్రణాళిక ఉండాలని తెలిపారు. సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియ చాలా పకడ్బందీగా చేపట్టాల్సి ఉంటుందని ఎలాంటి అక్రమాలకు చోటు ఉండరాదని, కొత్తగా బోగస్ సదరం సర్టిఫికెట్లు ఇచ్చినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు వెలుగు శోభన్ బాబు, డిప్యూటీ సీఈవో జుబేదా జిల్లా పరిషత్, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా, గ్రామ, వార్డు సచివాలయ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు: అదనపు ఈఓ

### భక్తుల భద్రతకు పెద్ద పీట, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఈవో, జెఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ, వైకుంఠ ద్వారా దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కావున ఇందుకోసం అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. రాంబగిచా ప్రాంతంలో వాహన పార్కింగ్‌ను ఈ రోజులలో బైటకు బదిలాయించినట్లు చెప్పారు. దీనికి బదులుగా 10బగ్గీలు, అదనపు సిబ్బంది, సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. విఐపిలు, భక్తులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు సూచించిన నిబంధనలు పాటిస్తూ టీటీడీకి సహకరించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ, తిరుమల, తిరుపతిలలో వైకుంఠ ఏకాదశికి విచ్చేసే భక్తులకు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. తిరుమలలో ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించడం, తిరుపతిలోని ఎస్ఎస్‌డి కౌంటర్ల వద్ద, ఫుట్‌పాత్ మార్గంలో కూడా బందోబస్తు ఏర్పాటు చేయడంపై సుదీర్ఘంగా చర్చించినట్లు వివరించారు. అంతకుముందు అదనపు ఈవో, జిల్లా ఎస్పీతో కలిసి పరకామణి భవనం పక్కన ఉన్న ఖాళీ ప్రాంతం, శ్రీవారి సేవాసదన్ ముందు, తరిగొండ వెంగమాంబ బృందావనం సమీపంలో ఉన్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. తరువాత ఏటిసి వద్ద క్యూలైన్లు, ప్రవేశ మార్గాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓ లోకనాథం, విజిఓ సురేంద్ర, ఇతర అధికారులు, పోలీస్, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.









తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషకి పుష్ప గుచ్చం అందించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు... మూడు దుంగలు స్వాధీనం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీవారి మెట్టు సమీపంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్‌ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గనిర్దేశంలో ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి.విష్ణువర్ధన్‌కుమార్ టీమ్ బుధవారం చంద్రగిరి మండలం,బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకునేసరికి ముగ్గురు వ్యక్తులు ఎర్ర చందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే సరికి ఒక వ్యక్తి దుంగను పడేసి పారిపోగా, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడ మూడు దుంగలను సేకరించి, అరెస్టు చేసిన ఇద్దరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసుస్టేషన్‌కు తరలించారు. వీరిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా,ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.విచారణలో మరికొంత మంది స్మగ్లర్లు నిషేదిత అటవీ ప్రాంతంలో ఉన్నట్లు తెలియడంతో వారి కోసం టాస్క్ ఫోర్సు సిబ్బంది తీవ్ర గాలింపులు చేపట్టారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## శ్రీవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నరు. గురువారం ఉదయం విఐపి విరామం సమయంలో సినీ నటులు సత్య, రాజేష్, శ్రీనివాస్ రెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.



## కళ్యాణ్ రెడ్డికి శుభాకాంక్షలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, కె.ఆర్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డికి అదే గ్రామానికి చెందిన యువకులు హృదయ పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. వారిని శాలువాతో సత్కరించి పోలేబొకే అందించారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, నవీన్, కుమార్, రవి, సిసింద్రీ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



## షాకీర్ ఆలీ కుటుంబ సభ్యులకు పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 10 వార్డు కైకాల వీధిలో రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వహణ కార్యదర్శి షాకిర్ అలీ అత్త స్వర్గస్తులైనారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మాతృ మూర్తి బొజ్జల బృందమ్మ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు మస్తాన్. షఫీ. ఖాదర్ బాషా. జిలాని భాష.అస్మత్, కరీం, జావిద్. మీర్జా, నయీమ్, అల్లా బకాష్. జాకీర్. తదితరులు పాల్గొన్నారు.



## స్టాఫ్ నర్స్ ఉద్యోగ భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** కాంట్రాక్ట్ ప్రాతిపదికన 150 స్టాఫ్ నర్స్ ఉద్యోగాలను భర్తీ చేయుటకు గాను ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ కడప జోన్ 4 నుంచి దరఖాస్తులు స్వీకరించబడునని డాక్టర్ బి .రామగిడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తు నమూనా ఇతర వివరాలు https://cfw.ap.gov.in వెబ్సైట్ నందు ఉంచడమైనదని . అభ్యర్థులు దరఖాస్తులను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తులతో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుమును సర్టిఫికెట్లను జనవరి 3 వ తేది నుంచి జనవరి 17వ తేది సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తులను ప్రాంతీయ సంచాలకులు వైద్యారోగ్యశాఖ కార్యాలయం కడపలో అందజేయవలసినదిగా సూచించారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణలోనికి తీసుకోబడవని తెలిపారు.

## అడ్డగుంట వీరేంజనీయ స్వామికి ప్రత్యేక పూజలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారికి ఉదయం 5 గంటలకి అభిషేకం, ప్రత్యేక పూజలు,అలంకరణ విశేష పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారికి గణపతి హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి మాసం పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని ప్రతి పౌర్ణమికి తమిళనాడు, కర్ణాటక,చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైట్క తీర్థప్రసాదాలు అందుకుంటున్నారని, ఈ ఆలయ గర్భగుడి నిర్మాణానికి దాతలు చిత్తూరు మాజీ ఎంపీ ఆది కేశవులు నాయుడు కుమార్తె తేజస్వి ముందుకు రావడం హర్షనీయమని ఆలయ ధర్మకర్త మురగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.



## రామ్ చరణ్ అభిమానులు ఘనంగా ఫ్యాన్స్ మీట్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జనవరి 10వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల వుతున్నటువంటి గేమ్ చేంజర్ సినిమా సందర్భంగా శ్రీకాళహస్తిలో ఉన్నటువంటి రామ్ చరణ్ అభిమానులు గురువారం శ్రీకాళహస్తిలో ఉన్నటువంటి ఆర్ఆర్ థియేటర్ వద్ద ఫ్యాన్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ అనేకమంది పెద్ద డైరెక్టర్లు ఉన్న పెద్ద పెద్ద హీరోలు ఉన్న మొదటిగా 100 కోట్ల రికార్డ్ ఏ హీరో కూడా లేదన్నారు అదేవిధంగా మగధీర సినిమాతో సినిమా ఇండస్ట్రీకి మొదటిసారి 100 కోట్లు రికార్డ్ సాధించిన ఘనత కేవలం రామ్ చరణ్‌కి ఉందని అన్నారు. రాబోతున్నటువంటి గేమ్ చేంజర్ మూవీతో మళ్లీ విజయం కొట్టి చూపిస్తామని అభిమానులు చెప్పారు ఈ కార్యక్రమంలో కార్తీక్. ముని చందు. బలు. మోహన్. కిరణ్. భాను. దినేష్‌లు పాల్గొన్నారు.



## పేదల కోసం నిస్వార్థంగా పనిచేసిన జాతీయ నేత ఎబి.బర్ధన్

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** పేదల కోసం నిస్వార్ధంగా పనిచేసిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నేత కామ్రేడ్ ఎబి బర్ధన్ ర్ధన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఎబి.బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు,జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో.. కార్మికుల ఉద్యమంలో జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించడంతోపాటు, ఆ మూడింటికి వారధిగా ఉన్న చిట్టచివర నేత ఎబి బర్ధన్ గారిని అన్నారు. వామపక్ష ఉద్యమం చవిచూసిన ఎత్తు పల్లాలకు ఆయన ప్రత్యక్ష సాక్షి అని,ఆయన పూర్తి పేరు అర్ధేందు భూషణ్ బర్ధన్.ప్రస్తుతం బాంగ్లాదేశ్‌లోని ఉన్న సిల్హెట్ లో జన్మించారని,1940 లో స్వాతంత్ర ఉద్యమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య నేతగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించారని, కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడై సిపిఐ లో చేరారని అన్నారు. ఆయన ప్రజా పోరాటాలలో 20 సార్లు పైగా అరెస్ట్ అయ్యారని, నాలుగు సంవత్సరాలు జైలు జీవితం గడపారని, అనంతరం మహారాష్ట్రలో కార్మిక సంఘాల బాధ్యతలను పార్టీ ఆయనకు అప్పగించిందని,అక్కడ కార్మిక నేతగా ఆయన ప్రతిష్ట ఎంతో ఇనుమడించింది అని,ఆ తర్వాత దేశంలో అతి చరిత్ర గలిగిన ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని అన్నారు.1957లో రాజకీయాలలో ప్రవేశించిన బర్ధన్ అదే ఏడాది మహారాష్ట్ర నాగపూర్ శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారని,ఆ తర్వాత ఢిల్లీ రాజకీయాలలో వచ్చిన బర్ధన్ 1996లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారని దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన నాయకుడు ఎబి బర్ధన్ అని తెలిపారు.యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించి ఈ దేశంలో ఉపాధి హామీ పథకాన్ని, అటవీ భూములు కాపాడటంలో,సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో,కార్మిక చట్టాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. బర్ధన్ స్ఫూర్తితో నేటి యువత రాజకీయాల్లోకి రావాలని నిస్వార్థంగా పనిచేసి ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ,బండి చలపతి,ఉదయ్ కుమార్,సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి,ఎన్ శివ, రత్నమ్మ,మంజుల, పద్మా రెడ్డి,రామకృష్ణ,కే వై.రాజా,చంద్రశేఖర్ రెడ్డి, కాలయ్య ,శ్రీరాములు, సిహెచ్ శివ,శ్రీనివాసులు,అల్లా భాష,విజయ, అలివేలమ్మ, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా తయారుచేసిన క్యాలెండర్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాబర్ట్, శ్రీలన్, గౌరవ అధ్యక్షులు కే వేణుగోపాల్ మరియు మండల ప్రధాన కార్యదర్శి సి.జయ శంకర్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్ కుమార్ చేతులమీదుగా యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశులు మాజీ జిల్లా కార్యదర్శులు జ్యోతి, రూప, మండల కోశాధికారి సురేష్, మండల మహిళా కార్యదర్శిలు లీల కుమారి గౌరీ, ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమార, యుటిఎఫ్ సభ్యులు షఫీ, ఢిల్లీ బాబు, సీఆర్పీలు మీనా, మీనాక్షి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.







## పులి గుండ్రంలో రెవెన్యూ సదస్సు

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్ న్యూస్:** పిచ్చాటూరు మండలంలోని పులి కుండ్రం గ్రామంలో గురువారం తాసిల్దార్ రమేష్ బాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు గ్రామ సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులతో చుక్కల భూములు, నో షన్ ఖాతాలోకి వెళ్ళిన భూములు, అన్ పోర్టల్‌లో ఉన్న భూములు, అడంగల్ కరెక్షన్, కొత్తగా ముటేషన్ చేసుకోవాల్సిన వారుకి విముక్తి లభిస్తుందన్నారు. అనంతరం అధికారులు అందించిన అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించి అక్కడికక్కడే కొన్ని పరిష్కారం కాక మరి కొన్నింటికి 30 రోజులు గడువుతో ఆన్లైన్ నెంబర్లతో రసీదులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దిలీప్ రాజు, ఎంపీటీసీ రమేష్ బాబు ఆయకట్టు చైర్మన్ పద్దు రాజు మాజీ సర్పంచ్ రామ చంద్ర రాజు ఆర్ ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత ఏబీ వర్ధన్ వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి ఏబీ బర్ధన్‌కి శ్రీకాళహస్తి సిపిఐ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో గణంగా 9వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.




## పెన్నేపల్లిలో ముగిసిన రెవిన్యూ సదస్సు

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో భూ సమస్యల నిర్మూలన కొరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమం మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో ప్రశాంతంగా ముగిసింది.గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యాక్రమానికి పెన్నేపల్లి గ్రామానికి చెందిన భూ భాదితులు రెవిన్యూ సదస్సులో పాల్గొని తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డికి అర్జీలను అందచేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి ,మండల సర్వేయర్ పూజిత,గ్రామ రెవిన్యూ అధికారి సుమతి, రమేష్ టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

